# మార్కుల కార్ఖానాలు



— పిప్పళ్ల సూర్యప్రకాశరావు

"మన కులంవాళ్లను కుళ్లబొడవాలని చూస్తున్నాడా ప్రొఫెసరు. మీరేమో ఆయన కులం వాళ్లని కడుపులో పెట్టుకు పొడుస్తున్నాను కదా అంటే వీలాగూ? పోని కులం కలిసిందని తెల్సినప్పట్నుంచీ మన కులం కుర్రాళ్లకు యేమైనా మీరు సాయం చేస్తున్నారా అంటే అదీలేదు.

కులాలవారీగా యీ రోజుల్లో కాలేజీలు పెట్టుకుంటుంటే, యూనివర్సిటీలో మీరు మడికట్టుకు కూర్చుంటే వీలా?

మీరు మాకు గురువులే కాదు 'కుల గురువులు' కూడా! ప్రెసిడెంట్ గారే యిలావుంటే రేపొద్దున్న మన మెంబరెవడూ మరో మెంబరుకి సాయం చేయడు కూడా! ఇలా అయితే మన కులం యేమిగావ?

మీరు కులంసంగతేమీ పట్టించుకోకుండా కూర్చుంటే మన కులం సంఘంలోంచి మిమ్మల్ని వెలివేయాల్సి వుంటుందేమోనని హాస్టల్స్‌లో మన కులం కుర్రాళ్లు అనుకుంటుంటే నేను విని మీ దగ్గరికి పరుగెత్తుకుంటూ వచ్చాను" అని రొప్పుతూ చెప్పాడు కాకారావు.

తుళ్లిపడ్డాడు కాకారావుగారి రీడరు — కాకారీడరు.

కాస్త తేరుకుని—

"ఇంతకీ అసలు సంగతేమిటో చెప్పు" అన్నారాయన.

"ఏముందండీ. బాకారావుగాడికి రెండు ప్రశ్నలు తెల్సాయండీ. వాడు అవి రెండూ బట్టీబట్టి ఓ బీరుబుడ్డి కొట్టేసి నిద్ర పోయేడండి రాత్రి."

ఓస్ యింతేనా అన్నట్టు తేలిగ్గా నవ్వేశారాయన.

"వాడికి బోడి రెండు ప్రశ్నలె తెల్సాయీ అంతేనా. రెండో పేపరు నేనేగా యిచ్చేది. బెంగెట్టుకోకు. పేపరు పట్టుకెళ్లు. వే కాదన్నానా?" అని రెండో పేపరిచ్చి, అందులో వున్న ప్రశ్నలు రాసుకొమ్మని, కాగితం కలం కూడా ఆయనే యిచ్చారు!

మర్నాడు బాకారావు ఒగురుస్తూ వచ్చాడు వాళ్ల కులం ప్రొఫెసరు దగ్గరికి

"సార్!

కాకారావుగాడు యూనివర్శిటీ లైబ్రరీ అంతా దున్నేస్తున్నాడు. రిఫరెన్స్ సెక్షన్‌లో నిన్నసాయంత్రం చదివి చదివి ఓ క్వార్టర్ బాటిల్ లాగించి నిద్రపోయాడు రూంలో" అన్నాడు.

ఫక్కున నవ్వాడా బాకారావుగారి ప్రొఫెసరు — బాకా ప్రొఫెసరు!

"పిచ్చివాడా!

ఈ రోజుల్లో దున్నేవాడి వోట్లో మన్నేనోయ్. అది భూమేకాదు. లైబ్రరీ అయినా అంతే!

వేనిచ్చే ప్రశ్నలకు సమాధానాలు లైబ్రరీలో దొరకవు. ఇక రిఫరెన్స్ జర్నల్స్ అంటావా, వాటిని చదివే ఓపిక నాకెలాగూ లేదు కాబట్టి అందులో ఆన్సర్లు వుంటాయనుకోవడం మీ భ్రమ.

చూడు యీ నోట్సులోనే అన్ని సమాధానాలు వున్నాయి. ఈ నోట్స్ పాతికేళ్ళ క్రితం మా ప్రొఫెసరు నాకిచ్చి చచ్చిపోయాడు. ఆయనకు ఆయన ప్రొఫెసరు గారిచ్చారట. ఇది జాగ్రత్తగా పట్టుకెళ్ళు. దార్లో 'నేషనల్ ఆర్కివ్స్'వారు చూస్తే వెంటపడగలరు" అని దుమ్ము దులిపి ఓ నోట్స్‌బుక్ యిచ్చారా సైన్సు ప్రొఫెసరుగారు బాకారావుకి.

ప్రిపరేషన్ శెలవుల్లో బాకారావు, ప్రొఫెసరుగార్ని బంధుమిత్ర సపరివారముగా టాక్సీలో సింహాచలం తీసుకెళుతూ—

"సార్!

మీరు 'గాడు — గాడు' అని పిలిచే లెక్చరర్ మూర్తిగార్ని కాకారావుగాడు 'గారూ—గారూ' అని కాకాపడుతున్నాడు." గురువుగార్ని కాకారావుమీద వుసిగొలిపాడు బాకారావు.

ఈ యూనివర్సిటీ కుర్రాడెవడోగాని మా కడుపులు తెగ కొడుతున్నాడని రైల్వే కూలీలు ఎంత మొత్తుకుంటున్నా వినిపించుకోకుండా సామాన్లు మోస్తూ కాకారావు తన రీడర్ని సతీసమేతంగా తిరుపతి తీసుకెళుతూ—

“సార్ !

మొన్న యూనివర్సిటీ ఎలక్షన్‌లో మన కులం వోటని కలుపుకోవడానికి మీ ఎలక్షన్ ఏజంటుగా వున్నావని బాకా ప్రొఫెసర్‌కి నేనంటే కోపం సార్. నా మార్కులు కోసేస్తాడని భయంగా వుంది. అయినా అంతా ఏడుకొండలవాడి దయ” అని నాలిక్కరుచుకుని “అంతా మీ దయే” అన్నాడు కాకారావు.

“ముందు నాకు మొక్కులు చెల్లించు భయపడొద్దు” అని వెంకటేశ్వరుడిలా అభయమిచ్చారు కాకారీడరు తిరుపతిలో తన శిష్యుడికి.

* * *

అడ్వాన్స్‌గా కట్నాలు తీసుకున్న వాళ్ళ బాబులకు యిబ్బంది కల్గించకూడదనో మరెందు చేతనో విశ్వవిద్యాలయంలోని కులాల సంఘాల మరోళ్ళు కొట్టుకోలేదు ఆ నెలలో. అందుకే అనుకోని విధంగా, అనుకున్న ప్రకారం ఎం. ఎస్. సి పరీక్షలయ్యాయి! ఓ రోజున ఆవకాయ జాడీలతో హడావుడిగా వూడిపడ్డాడు రిక్షాలో కాకారావు. పేపర్లు దిద్దుతున్న రీడర్‌గారు ‘రావోయ్ సమయానికొచ్చావ్ రారా’ అని శిష్యుణ్ణి ఆహ్వానించారు.

“అసలు నీవు ఏమి రాసావో నాకేమీ తెలియడంలేదు. నీ పేపరు నువ్వే మరోసారి చూస్కో” అని కాకారావు పేపరు కాకారావుకే యిచ్చారు కాకారీడర్ గారు.

‘సార్ !

మీకు తెల్సో తెలియదో నా పేపర్లు కూడా మా నాన్నే యింతవరకూ పరుగెట్టి పాస్ చేయించాడండి. నేను యూనివర్శిటీలో చేరిన తర్వాత ఓ రోజు పిల్చి, “ఒరేయ్ అబ్బాయ్ నాకు శక్తి సన్నగిల్లిపోయింది. నీ పేపర్లు కూడా నువ్వు పరుగెత్తే పెద్దోడి వయ్యేవ్. నా బాధ్యత నీకుఅప్పగిస్తున్నా(నా” అని కళ్ళు మూశాడండి.” అని కాకారావు కళ్ళనీళ్ళు పెట్టుకుని గురువుగారి గుండెను కరిగించేసాడు. మధ్య మధ్యలో తన పేపర్లోని తప్పుల్ని ఒప్పులుగా మార్చాడు. కుర్రాడు తన పేపరు తనే ముందుగా ఓసారి దిద్దుకున్న తర్వాత ఆ పైన మాష్టారు అతగాడి పేపరు దిద్దుతున్నారు. కాని మాష్టారు వేస్తున్న మార్కులు చూపి కాకారావు–

“అదేంటి మాష్టారూ! అవతల బాకారావు గాడు మొదటి పేపర్లో ఎనభై మార్కులు తెచ్చుకున్నాడు. మరి మీరేమో...” అని బేరమాడబోయాడు. కాకారీడరికి కోపమొచ్చింది శిష్యుడి అజ్ఞానానికి.

“అసలు నీకు బుద్ధుందా ? ఇంటర్నల్ ఎసెస్‌మెంట్... ఓహో నీవు తెలుగు మీడియంలో కాలేజీ వెలగబెట్టావు కదూ. ఇంటర్నల్ ఎసెస్‌మెంట్ అంటే ‘అంతరివ్ మదింపు’ పద్ధతివున్న ఏ యూనివర్శిటీలోనూ కుర్రాళ్ళు మార్కులు తెచ్చుకోరు. మాష్టార్లే యిస్తారు. బాకారావుకి ఎనభై మార్కులు వచ్చాయంటే బాకా ప్రొఫెసరు ఆ పేపర్లో ఎనభై యిచ్చాడంటావ్. నేను నీకు ఎనభై అయిదు వేస్తాను సరేనా ?” అన్నారు రీడరుగారు.



HTM-AFL-2583




## వధువు కావలయును

సైంటిస్టుగా పని చేస్తూ నెలకు రు. 1600/- సంపాదిస్తున్న, అమెరికా వెళ్ళి వచ్చిన, ఇంతవరకు పెళ్ళికాని 38 సం.ల కాపు నాయుడు వరుడికి అందము, చదువు, ఆదర్శ భావాలున్న వధువు కావలయును. వధువు ఫొటో పంపుతూ వివరాలు వ్రాయండి.

బాక్స్ నెం. W/287
C/o ఆంధ్రపత్రిక వారపత్రిక,
గాంధినగరం, విజయవాడ—3.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!


# మార్కుల కార్ఖానాలో

ఎండలు మండిపోతున్న ఓ శుభ ముహూర్తాన మామిడి పళ్ళ బుట్టలు మోయించుకొచ్చి ప్రొఫెసర్‌గారికి సాష్టాంగ పడ్డాడు బాకారావు.

"మీరేమో చెంచాలతో కొలిచివేస్తూ వుండండి. అవతలాయన కుంచాలతో కొలవ కుండానే పోస్తున్నాడు మార్కులు" అని మొర పెట్టుకున్నాడు.

"నాకు తెలుసు. ఆ రీడర్‌గాడు వట్టి మట్టిబుర్ర వెధవ వాడు రీడరైనా కుంచాలు ఎపుడో ఎత్తేసారన్న సంగతికూడా తెలియదు. ఇపుడంతా మెట్రిక్ సిస్టమ్. నీవు బెంగెట్టుకోకు. నీకు కేజీలతో పోస్తానుగా మార్కులు" అని అంతకుముందు ఆయన వేసిన ఎనభైని తొంబయి చేశారు.

ప్రాక్టికల్ పరీక్షలు కూడా అయినతర్వాత కాకారావు రీడరుగారితో —

"సార్! కులం కలిస్తే మార్కులు అందరూ వేస్తున్నారు. మన కులంలో పుట్టింది మీరూ నేనే కాదు. కులాల సంఘాలతో విలసిల్లుతూంది మన విశ్వవిద్యాలయ మొక్కటే కాదు. మీకు నేను చేసిన వెట్టి చాకిరీకి బహుమతి కానివ్వండి, లేదా 'కులం కుర్రోడి'పట్ల 'కులం రీడరు' కనీసపు బాధ్యతగానివ్వండి గోల్డ్ మెడల్ యివ్వండ"ని మెడలు వంచి మొకరిల్లాడు కాకారావు.

బాకారావేమీ తక్కువ తిన్లేదు.

"ప్రొఫెసర్‌గారూ!

'చూచిరాత పరీక్షా పద్ధతి' ఎలాగూ వస్తోంది కాబట్టి లెక్చరర్లకు రాయడం, చదవడం వస్తే సరిపోతుందని నాకూ తెలుసు సార్.

ఏంతయినా బంగారు పతకం అవతల కులం వాడికి వెళుతుంటే మీకు ఎలా అనిపిస్తుందో నాకు తెలియదుకాని నాకుమాత్రం రక్తం వుడికిపోతోంది సార్!" అని ఆవేశంతో ఊగిపోయాడు.

గురువుగారికి చావుకు పెడితే శిష్యుడు లంఖణాలకొస్తాడని కాకారీడరు బాకారావుకి ప్రాక్టికల్స్‌లో అత్తెసరు మార్కులు వేశారు. బాకా ప్రొఫెసరు కాకారావుకి తన ప్రాక్టికల్స్ లోనూ అదేవని చేసి రిజిస్ట్రార్ ఆఫీసుకి మార్కులు పంపించేసారు. కాకారీడరు రిజిస్ట్రార్ ఆఫీసులో తన 'కులం క్లర్కు'ని కలుసుకుని, బాకారావుకి ఎన్ని మార్కులు వచ్చాయో తెలుసుకుని, కాకారావుకి మరో మార్కు ఎక్కువేసి తన శిష్యుడికి— సారీ— తన 'కులానికి' బంగారు పతక మిచ్చు కున్నారు!


## కాగితపు పూలు

'కుక్కిన పేను లాంటి జనం
మొక్కిన వరమివ్వని ప్రభుత్వం,
అక్కరకు రాని చట్టం'
అంటే నాకు అసహ్యం!

— ఎస్. సంజీవ్


ఫలితాలు తెల్సిన మర్నాడు ఆ విశ్వవిద్యాలయంలో ఓ సంతాప సభ జరిగింది.

ఆ సంతాప సభకు విశ్వవిద్యాలయంలోని విద్యార్థులూ, వుపాధ్యాయులందరూ హాజరు కాలేదు. వున్న కులాలు చాలదన్నట్టు ఆ విశ్వవిద్యాలయంలో ఆర్ట్సు, సైన్సు, ఇంజనీరింగ్ అనే "మూడు కొత్త కులాలు" వెలిసి ఆ అలయాన్ని మరో మూడు ముక్కలుచేసాయి. అందువలన ఏ సభకయినా అసలు కులాలతో పాటు యీ "చిరుకులం" కూడా కలిస్తే గాని అందరూ కలుసుకోరు.

తప్పదన్నట్టు యింతకీ సంతాప సభ ఏందుకు జరిగిందయ్యా అంటే—

మొట్టమొదటి నుంచీ "మొట్టమొదటి" కుర్రాడు ఎం. ఎస్. సి ఆఖరి సెమిస్టర్ "మూడోవాడు"గా వచ్చి గోల్డ్ మెడల్ కాదు కదా కనీసం రీసెర్చి ఫెలోషిప్పు కూడా రాదని—

అప్పైనంతా అమ్మి చదువు చెప్పించిన అమ్మకు మొహం చూపించలేక—

కాకా పట్టక
బాకా వూదలేక
ఓ అమాయక విద్యార్థి
"ఆత్మహత్య" చేసుకున్నాడట!